
# మానవత్వం

చెన్ను సుశీలారామం






కాలింగ్‌బెల్ మోతవిని చేతిలోని టీ కప్పు పక్కనపెట్టి వెళ్లి తలుపు తెరిచాడు సూర్యం. ఎదురుగా పక్కపోర్షన్లో వుంటున్న విఠల్ నిలబడున్నాడు.

"రండి విఠల్‌గారూ లోపలికి రండి ఆహ్వానించాడు.

"అబ్బే మరోసారి వస్తానండీ మా ఇంటికి తాళం పెట్టివుంది, మా ఆవిడ ఇంటి తాళాలు సునందగారికిచ్చి వెళ్ళిందేమోననీ "

"సునందా సునందా" భార్యను పిలిచాడు సూర్యం.

"తులసిగారు వాళ్లింటి తాళాలు నీకు ఇచ్చారా?" భార్యనడిగాడు.

"అబ్బే లేదే "

"పోనీ ఏ గుడికెళ్ళివుంటుందో మీకేవన్నా చెప్పిందాండీ " విఠల్ అడిగాడు.

"లేదండీ శనివారమైతే వెంకటేశ్వరస్వామి గుడికి, సోమవారం శివాలయాన్కి, మంగళవారం ఆంజనేయస్వామి ఆలయాన్కి, లక్ష్మివారం సాయిబాబా టెంపుల్‌కి, శుక్రవారం సంతోషిమాత గుడికి, ఈ రోజు శుక్రవారం గదా! ఇప్పుడు జ్ఞాపకానికొచ్చింది. ఆ మధ్యెపుడో తులసిగారు చెప్పారు. ఇరవయ్యో తేదీన సంతోషిమాత గుడికి శ్రీమాతాదేవి అట, ఎవరో వస్తారట! ఆమెతో అమ్మవారికి కుంకుమపూజ, లక్షవత్తుల పూజ జరిపిస్తారట. అన్నగారూ, లోపలికి రండి, టీ తీసుకుందురుగాని."

"అవునండీ! ఈలోపు తులసిగారూ వచ్చేస్తారు, రండి".

భార్యాభర్తల బలవంతంతో విఠల్ లోపలికొచ్చి కూచుని, సునంద ఇచ్చిన టీ అందుకున్నాడు. టీ తాగడం అయ్యింది. సూర్యం, విఠల్ కబుర్లలో పడ్డారు. లోపల సునంద పిల్లలకు పాఠాలు చెప్పడం వినిపిస్తోంది. ఇంతలో విఠల్ కొడుకు నన్ని భుజాన్న పుస్తకాల బేగ్‌తో ఒళ్ళు బట్టలు మట్టిగొట్టుకుపోయి చెమట్లు కారుస్తూ వచ్చాడు.

"డాడీ! నువ్విక్కడున్నావా? నేను మమ్మీకోసం ఎదురుచూస్తూ ఎంతసేపట్నుండో పింకీ వాళ్లింట్లో ఆడుకుంటున్నాను. చీకటి పడిపోయింది. ఇంక ఇంటికెళ్ళిపొమ్మన్నారు పింకీ వాళ్ల మమ్మీ. మన మమ్మీ ఇంకా ఇంటికి రాలేదు, మమ్మీ వచ్చేదాకా సునందా వాళ్లింట్లో కూచుందామని వచ్చాను "

నన్నీ మాటలు విని లోపల చదువుకుంటూన్న సూర్యం పిల్లలిద్దరూ హాల్లోకొచ్చారు. వాళ్లిద్దరూ నీట్‌గా స్నానం చేసి, శుభ్రమైన డ్రెస్సు వేసుకుని,

కడిగిన ముత్యాల్లాగున్నారు. తన కొడుకుని చూసుకున్న విఠల్ మనస్సు పుసూరుమంది. సునంద బిస్కెట్స్ తెచ్చి నన్ని చేతిలో పెట్టింది. పిల్లలు ముగ్గురూ ఆటల్లో పడ్డారు.

మరోగంట గడిచాకగాని తులసి రాలేదు. వస్తూనే అప్పుడు వంట మొదలెట్టింది. ఈలోపు అలసిపోయివున్న నన్ని నిద్రలోకి జారిపోయాడు. అంతదాకా, కోపాన్ని దిగమింగుకున్న విఠల్ కొడుకు ఏం తినకుండా, పడుకుండిపోవడంతో భార్యమీద గయ్యిమంటూ లేచాడు.

"ఇప్పుడు నీ కడుపు చల్లబడిందా? మనసుకి తృప్తిగా వుందా? ఒక్కగానొక్క పిల్లాడ్ని సవ్యంగా పెంచలేకపోతున్నావ్ . ఇహలోకంలో వున్న సంసారాన్ని పట్టించుకోకుండా పైలోకాలకెళ్ళాక పుణ్యం కొరకు పాకులాడ్తున్నావా? ఉదయమనగా వాడు స్కూల్‌కి, నేను ఆఫీస్‌కు వెళ్లి సాయంకాలాన్కి ఇంటికి తగలడ్తే . కొంపకు తాళం పెట్టేసుకెళ్లి రాచకార్యాలు వెలగబెడ్తున్నావా? కొంప కొచ్చేసరికి గుక్కెడు టీ నీళ్లు పోసే దిక్కులేకుండా పోయింది నాకు ఛీ... ఛీ..."

"అనండనండి మీరు నోటికొచ్చినట్టు మాటలనడం, నేను పడ్డం మామూలైపోయింది. నేను ఈ పూజలు, వ్రతాలు చేసేది మీ కోసం . మన కడుపున పుట్టిన బిడ్డ కోసం గాదా?" నిష్టూరంగా అంది తులసి.

"చాల్లే ఆపింక నీ వాగుడు. బ్రతికుండగా తల్లిని పస్తుల్తో మాడ్చి ఆమె పోయాక అంత్యక్రియలు రంగ రంగ వైభవంగా చేసిందట వెనకటికి నీలాంటిదొకతి. అయినా, ఎప్పట్లాగా ఆ తాళం చెవి సూర్యంగారింట్లో ఇచ్చిపోతే నువ్వెప్పుడింటికి తగలడ్తే మాత్రం నాకేంటి? పిల్లాడికి స్నానం గట్రా చేయించి. ఇంత వుడకేసుకుతిని అఘోరించేవాడ్ని "

"ఏదో ఇవ్వాళ నేను లేచిన వేళావిశేషం బావుండక మీతో ఇన్ని చీవాట్లు తినాలని నా ఒంటిమీద రాసుండబట్టి ఈరోజు తాళం చెవి సునందకిచ్చి వెళ్లడం మర్చిపోయాను. ఐనా మరో తాళం కప్ప కొనుక్కురండీ రెండు తాళం చెవుల్నీ ఇద్దరి దగ్గరా, వుంచుకుందామంటే నా మాట వినిపించుకోరాయె "


"అంతేగానీ నీ తిరుగుళ్ళు మానవన్న మాట?" కోపంగా అడిగాడు విఠల్.

చెంపలు రెండూ గట్టిగా వాయించుకుంది తులసి. "రామ రామ ఏం మాటలండి అవి? గుళ్లు గోపురాలకెళ్లి, దేవుళ్ళను, స్వాముల్ని, అమ్మవార్ని దర్శించుకోడం మీకు తిరుగుళ్లుగా కనిపిస్తోందా?"

"కాక మరేంటి? మొదటగా నీ బాధ్యతల్ని సక్రమంగా చేసాకనే మిగతా పన్లు చూసుకోవాలి. సంసారాన్ని చట్టుబండలు చేసుకుని, గుళ్లు గోపురాలవెంట తిరగమని ఏ శాస్త్రమూ చెప్పలేదు. మనిషి భక్తిమార్గంలో నడవడం మంచిదే కాని అలాగని అదే మూఢభక్తిగా మారకూడదు. నీపై ఆధారపడ్డవాళ్ళను ఇబ్బందులపాల్జేసి . వాళ్లను గాలికొదిలేసి నువ్వు పూజలు పునస్కారములు అంటూ తిరిగితే ఏమిటి ప్రయోజనం?"

"భర్త మాటలు తులసికి కోపం తెప్పించాయి "మీలాగ నేను నాస్తికుల ఇంట పుట్టలేదు. తెల్లా లేచి దేవతార్చన చేస్తే-తప్ప పచ్చి గంగైనా ముట్ట నిష్ఠాగరిష్టుల ఇంట పుట్టాన్నేను. పూజలు వ్రతాలు నా వూపిరి నా ప్రాణం. ఐనా నేను రోజు ఇంతటైము గుళ్లో తిష్ట వేసుక్కూచుంటున్నట్టు మాట్లాడ్తారేమిటి? ఏదో ధనుర్మాసం గద పంతులుగారు రోజూ గోదాదేవి చరిత్ర వినిపిస్తున్నారుగదా అలాంటి పవిత్రమై పలుకులు చెవినేసుకుంటే పుణ్యమని రోజు ఉదయం సాయంత్రం గుడికెళ్ళొస్తున్నాను. ఈ రోజు మాతాదేవి ప్రసంగం వుండబట్టి నేన ఇంటికి రావడం కాస్త లేటయ్యింది. అందులోను ఆ తల్లితో ఈవాళ కుంకుమపూజ లక్షవత్తు పూజ జరిపించారు. అవన్నీ చూడ్డాన్కి నా రెండ కళ్లూ చాల్లేదనుకోండి. అవి చూసినవాళ్ల జన్మల ధన్యమయ్యాయి. ఎందరో మగాళ్లు తమ పన్లన్నీ ఓ ప్రక్కకు పెట్టి, గుళ్లోకొచ్చి కూచుంటున్నారు మీరు రానూ రారు. వెళ్తున్నందుకు నన్ను ఆడిపోసుకుంటుంటారు. ఐనా ఇవన్నీ ఎవరికోస చేస్తున్నానండీ? మీకోసం మన బాబు కోసంగాదూ? మీరు బాగుండాలనీ, మీరు చే వుద్యోగంలో దినదినాభివృద్ధి చెందుతూ ప్రమోష మీద ప్రమోషన్లు రావాలని బాబుగాడ ఆయురారోగ్యాల్తో వర్ధిల్లుతూ, బాగా చదువుకు కలెక్టరుగిరీ చెయ్యాలనీ, ఇలా మీ ఇద్దరికొరకేనం నా తాపత్రయమంతా. అంతేగాని నేనేదో వం సంవత్సరాలపాటు ఇక్కడే పుట్టిగట్టు వూరేగాలని గాదు." కళ్లు తుడుచుకుంట ముక్కు ఎగబీలుస్తూ అంది.

"సర్లె మంత్రాలకు చింతకాయలు రాలన నువ్వు చేసే నోములు, వ్రతాలవల్ల నా ప్రమోషను, బాబుగాడికి చదువురాదు. కృ వుండాలి. కృషి పట్టుదలే మనిషి పురోభివృద్ధి దారినిస్తాయి. గాల్లో దీపంపెట్టి దేవుడా నీదే భా అంటే ఏ పనీ జరగదు. సర్లే మనమి కబుర్లాడుకుంటూ కూచుంటే కడుపునిండదుగా వుడకేసింది చాలు ఇప్పుడు కూరనార




## నేనేం తక్కువ తిన్నాను

అనుకుందేమో అమృతాఅరోరా! ఎంత చేసినా ముంబాయి జనాలు గుర్తించడం లేదని, సాధ్యమైనంత తక్కువ బట్టలు ధరిస్తూ వస్త్ర పొదుపు ప్రారంభించిందట అమృత. 'రుద్రాక్ష' సినిమాలో బాలీవుడ్ భామామణులు ఈషా గోపికర్, బిపాసాబసులకు ఏమాత్రం తీసిపోని విధంగా ఎక్స్‌పోజింగ్ చేస్తూ సింగిల్ పాటలో డ్యాన్స్ చేసిందట. అమృత అరోరా ధాటికి, ఎక్స్‌పోజింగ్ అంటే రెచ్చిపోయే ఈషా, బిపాసాబసులు కూడా బిత్తరపోయారట! అమృతానా?, మజాకా?

## కిమ్‌శర్మ, మంజ్రేకర్‌ల ప్రేమాయణం!

లేలేత సోయగాల సుందరి కిమ్‌శర్మ, మహేష్‌మంజ్రేకర్‌ల ప్రేమాయణం గురించి ముంబాయి సినీ జనాలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. 'పద్మశ్రీ లాలూ ప్రసాద్ యాదవ్' సినిమా షూటింగ్ సందర్భంగా దక్షిణాఫ్రికా వెళ్ళిన వీరిద్దరూ షూటింగ్ అయిపోగానే ఎవరికీ చెప్పకుండా ఉడాయించేవారట! దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన తరువాత కూడా వీరు ఒకరినొకరు విడిచి ఉండలేకపోతున్నారట! అయితే ఇలాంటి ప్రేమాయణాలు కిమ్ ఎన్నో నడిపిందని గుసగుసలు.



వండొద్దులే అన్నం అయితే కాస్త పచ్చడి,మజ్జిగ వేసి తగలెయ్యి తిని పడుకుంటాను నాకూ నిద్రముంచుకొస్తుంది "

* * *

"అమ్మగోరూ అమ్మగోరూ "

"ఎవరూ రత్తీ నువ్వటే? ఏవే నిన్నంతా ఏమైపోయావు? పన్లోకి రాకుండా, బలాదూర్ తిరుగుతున్నావా? అడిగితే ఏదో ఒక సాకు చెప్తావు. సరిగ్గా పనెక్కువున్నప్పుడే ఏగ్గొట్టేస్తుంటావ్, చి ఛీ విశ్వాసం లేని జాతి మీది.నిన్న అమ్మవారి గుళ్ళోకి ప్రసాదం చేసి పంపించాను. పులిహోర, చక్కెర పొంగలి దద్దోజనం ఇవన్నీ వండే సరికి అంట్ల గిన్నెలు మోపెడైనాయి. అవన్నీ చచ్చినట్టు తోంకున్నాను. నిన్న రానిదానివి ఈ రోజైనా ఉదయాన్నే వచ్చావా అంటే అదీ లేదు. తగుదునమ్మా అంటూ ఇప్పుడు తయారైనావా?" పనిమనిషికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండానే చీవాట్లేసింది తులసి.

బిక్కచచ్చిపోయి నిలబడుంది రత్తి. "అమ్మగోరూ, నిన్న మా పేట్లోని గుడిసెలకెవురో అగ్గెట్టేసినారండి. పది గుడిసెల్దాకా తగలడి పోనాయి. అమ్మా నా గుడిసె కాలిబూడిదైపోనాది. ఒంటి మీది కట్టుగుడ్డల్దప్ప మరేటీ మిగల్లేదు. దర్మతల్లులు తవరే నాకు సాయం సెయ్యాల. నన్నాదుకోవాల. నెల్నెలా నా జీతంలోంచి ఇరగేసుకుందురమ్మా నిన్నటేల్నుంచీ గుక్కెడు గెంజినీల్లన్నా గొంతులో ఏసుకోనేదు." బ్రతిమాలుకుంటోంది.

"చాల్చాల్లే వూరుకో, కొంచెం చనువిస్తే చాలు, నెత్తికెక్కి నాట్యం చేస్తారు మీ లేబరోళ్ళు. సాయం చెయ్యాలంట సాయం, నా దగ్గర పన్జేస్తుంటే మాత్రం నిన్ను నమ్మి ఎవరే నీకు డబ్బు మదుపుపెట్టేది? నేనిలా డబ్బివ్వగానే అలా నువ్వు ఎక్కడికైనా వుడాయించేస్తే? నువ్వు అర్చి గీపెట్టినా ఒక్క రూపాయి ఇవ్వను. ఐనా పొద్దుగుంకేవేళ డబ్బు ఎలా ఇస్తాననుకున్నావే? అంటే మా ఇంట్లో ధనలక్ష్మి మీ యింటికి చేరాలనే దుర్బుద్ధితోనే గదూ నువ్వు అడుగు తూంది? నీ సంగతి నాకు తెలీదనుకోకు, అన్నీ కుళ్ళుబుద్ధులే అందుకే నీకూ అలా జరిగింది. వెళ్ళెళ్ళు " రత్తి ముఖంమీదే భళ్ళున తలుపులు మూసుకుంది తులసి. చంటి పిల్ల నెత్తుకున్న రత్తి కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ అక్కడే నిలబడుంది. ఇదంతా ప్రక్క పోర్షన్లోంచి చూస్తున్న సునంద, రత్తిని పిల్చింది.

"ఆగు ఇప్పుడే వస్తాను " అంటూ ఆకులో అన్నం, పచ్చడి తెచ్చి రత్తి ముందుంచింది.

"రత్తీ ముందీ అన్నం తిను." చెప్పి చెంబుతో నీళ్లు కూడా తెచ్చిపెట్టింది. రత్తి రెండు చేతులూ ఎత్తి నమస్కరించింది. ఆకలిగా వున్న ఆమె ఆవురావురుమంటూ అన్నం తినేసింది. చంటి పిల్లకి ఓ గ్లాసుతో పాలు ఇచ్చింది సునంద.

రత్తి పిల్లకి పాలు పట్టింది. రెండు పాతచీరలు రవికలు, రెండు దుప్పట్లూ ఇచ్చి రత్తి చేతిలో ఎభైరూపాయిలు పెట్టింది సునంద. రత్తికి నోటి మాటరాక నిలువుగుడ్లేసుకునుండిపోయింది కాస్సేపు. తేరుకున్న తక్షణం సునంద కాళ్లమీద వాలిపోయింది.

"ఛఛా ఇదేంటి? భలేదానివే ఇంతలోనే మా సంపదలేవీ తరిగిపోవులే వెళ్లు " రెండడుగులు వెనక్కి జరిగింది సునంద.

"అమ్మగోరూ నేను రెక్కలు ముక్కల్జేసుకుంటూ అయిదేల్లనుండీ చాకిరీసేస్తన్న ఇంటి గలమ్మగోరూ నాకేటీ ఇయ్యనేదు. తవరికాడ నానేపనీ సెయ్యకపోయినా దరమ తల్లివి గనక నా మీద కనికారం సూపెట్టి ఆకలిగున్న నాకు ఇంత వొణ్ణం ఎట్టి నా ఆకలి నాబిడ్డాకలి తీర్చడవేకాక ఈ సలి కాలంలో కట్టుకోనాకి కప్పుకోనాకి గుడ్డలిచ్చి పైన పైసల్గూడా ఇచ్చినారు. నా శర్మంతో సెప్పులు కుట్టిచ్చినా తవరి రునం

తీర్చుకోలేను. ఆ బగమంతుడు తవర్ని సల్లంగ సూత్తాడమ్మా "

"అంతంత పెద్ద మాటలెందుకులే రత్తీ మనిషికి మనిషి సాయపడకపోతే ఎలా? ఇంక వెళ్లు నాకూ అవతల సమంధి " రత్తిని పంపేసి సునంద లోపలి కెళ్లిపోయింది.

ఇదంతా గమనిస్తూనేవున్న తులసి, మూతి ముప్పయి మూడు వంకర్లు తిప్పింది. భర్త ఇంటికి రాంగానే మనసులోదంతా వెళ్లగక్కింది

"చూశారా చూశారా ఆ సునంద గడుసుదనం? నేను పొమ్మన్నదాన్ని పిల్చి అది అడక్కపోయినా సరే పెద్ద గొప్పగా తనకే మంచి పేరు రావాలని, నన్నందరూ ఆడిపోసుకోవాలని మెహర్బానీ కొరకు అలా ప్రవర్తించింది. ఏనాడూ ఓ గుడికి, గోపురాన్కి రావడంగానీ హుండీలో పదిపైసలన్నా వెయ్యడాన్కి ప్రాణం ఒప్పదుగాని, ఆ అలగా మనిషికి మాత్రం ఏభైరూపాయిలిచ్చేసింది. ఐనవాళ్లకి ఆకుల్లోనూ, కాని వాళ్లకు కంచాల్లోనూ వడ్డించడమంటే ఇదే. ఐనా నా ఇంట్లో పన్జేసేదానికి నేను పొమ్మన్నదానికి ఆవిడగారు పిల్చి అవన్నీ ఇవ్వడంలో అర్థం ఏంటి? నేనింక ఛస్తే ఆ రత్తిని మనపన్లో వుంచుకోను. రేపే దాన్ని తీసిపారేస్తాను " తులసి కారాలు మిరియాలు నూరేసింది.

"ఆడలేనమ్మ మద్దెల ఓడు అందట నీలాంటిదే ఒకామె, అలావుంది నీ వ్యవహారం. నీకీ జన్మకి బుద్ధి రాదు. నువ్వు మారవు. మానవసేవే మాధవసేవ అంటారు. ఆ మాత్రం జాలి, కరుణ రత్తిమీద లేకుండా పోయింది నీకు. నువ్వు ఎక్కడికో వెళ్లి భగవంతుడ్ని దర్శించుకుని, అక్కడి హుండీల్లో మొక్కుబళ్లంటూ వందలకు వందలు వెయ్యడంగాదు. ప్రతి మనిషిలోనూ భగవంతుడ్ని చూడగలగాలి. సాటి మనిషిని ఆదుకోవాలనే కనీస జ్ఞానంలేని నువ్వు సునందగార్నిలా అర్థం చేసుకోగలవు? కాని, ఒక్కటి మాత్రం మర్చిపోకు సాటి మనిషిని మనిషిగా చూడగల్గిన నాడే ఆ భగవంతుడు కూడా మనల్ని చల్లగా చూస్తాడు. నువ్వు ఎన్ని గుళ్లు తిరుగు, ఎందరు దేవుళ్లను పూజించు మానవత్వం మర్చిపోతే మట్టుకు అవన్నీ వృథా."

ఆ రోజు తులసి కొడుకు నన్నీ స్కూల్నుండి ఇంటికొస్తూ రోడ్డు దాటబోయి యాక్సిడెంట్‌కి గురయ్యాడు. అప్పుడే అటుగా వెళ్తున్న రత్తి తక్షణం ఆ పిల్లాడ్ని రిక్షాలో వేసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించింది. కబురందించడానికి వెంటనే ఇంటికి పరుగెత్తింది. కాని, తులసి వాళ్లింటికి తాళంపెట్టుంది. ఏం చెయ్యాలో తోచక సునందకు చెప్పింది. వున్నపళంగా సునంద ఇంటికి తాళంపెట్టి రత్తితో ఆస్పత్రికెళ్లింది. డాక్టరు రాసిచ్చిన మందులు, ఇంజక్షన్లు తెచ్చింది. కాలు ఫ్రాక్చరవ్వడంవల్ల నన్నీ కాలికి సిమ్మెంటు కట్టుకట్టారు. ఆ పిల్లాడ్ని తీసుకుని సునంద, రత్తి ఇంటికొచ్చేసరికి సూర్యం ఇంటిముందు కూచుని, భార్య ఎక్కడికెళ్లిందీ తెలీక, ఆదుర్దాగా ఎదురుచూస్తున్నాడు.

విఠల్ కొడుకు రాకకోసం చూస్తూ ఆలస్యానికి కారణం తెలీక నన్నీ ఫ్రెండ్స్ ఇళ్ళకు ఆదుర్దాగా బైల్దేరబోతున్నాడు. ఇంతలోకి సునంద, రత్తి నన్నీని రిక్షాలోంచి దించి ఎత్తుకుని లోపలకు తీసుకొచ్చి పడుకోబెట్టారు. అప్పుడే వచ్చిన తులసి గొల్లుమంది.

"చాలా థేంక్సండీ సునందగారూ మీరు సమయాన్కి మావాడ్ని రక్షించారు."

"థాంక్స్ చెప్పాల్సింది నాక్కాదండీ రత్తికి. నన్నీకి యాక్సిడెంట్ జరిగినపుడు రత్తి అటుగా వెళ్తూ జనం గుమిగూడుండటం చూసి ఆసక్తి కొద్దీ దగ్గరకెళ్లిచూస్తే ఏవుందీ నన్నీ రోడ్డుకడ్డంగా పడున్నాడట. క్షణం ఆలస్యం చెయ్యకుండా పిల్లాడ్ని రిక్షాలో వేసుకుని ఆస్పత్రిలో చేర్పి ఇంటికొచ్చింది. నన్నీకి కట్టుకట్టించి తీసుకొచ్చే సరికి ఈ వేళైంది. ఇవిగోండి మందులు. ఇవి రెండు పూట్లా వేయాలి. ఈ మాత్రలు మూడు పూట్లా వెయ్యాలి. ఇక నేను వెళ్తానండీ " సునంద వెళ్లిపోయింది.

"అమ్మగోరూ నానూ ఎల్తన్నాను. సిన్నయ్యగారు జాగర్త."

అక్కడ్నుండి కదలబోతూన్న రత్తి దగ్గరకొచ్చి ఆమె రెండు చేతులూ పట్టుకుంది తులసి.

"రత్తీ నువ్వు నాకు పుత్రభిక్ష పెట్టావు. నీ ఋణం ఈ జన్మకి తీర్చుకోలేను నేను. నీపట్ల ఎంతో కర్కశంగా ప్రవర్తించినా నిన్ను పన్లోంచి తీసేసినా, ఆ కోపం మనసులో పెట్టుకోకుండా నా బిడ్డని దిక్కులేని వాడిలాగా, అలా నడిరోడ్డుమీదే విడిచిపోకుండా మంచిమనసుతో వాడ్ని తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చావు. నీదెంతో గొప్ప మనసు రత్తీ" తన మనసులోని మాలిన్యాన్ని కడిగేసుకుని మనస్ఫూర్తిగా రత్తికి కృతజ్ఞతలు చెప్పుకుంది తులసి.

"చూశావా తులసీ నువ్వు చెయ్యని పూజలేదు, మొక్కని దేవుడులేడు. కాని ఆ దేవుళ్లలో ఒక్కరైనా వచ్చి నీ కొడుకును రక్షించగలిగారా? కాని, ఆ భగవంతుడే రత్తి రూపంలో వచ్చి మన బిడ్డని కాపాడాడు. ఇప్పటికైనా ప్రతి మనిషిలోనూ భగవంతుడుంటా డన్న సత్యాన్ని గ్రహించు. ఆ రోజు తన గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయి రత్తి నీ సహాయాన్ని అర్థించి వస్తే నువ్వు ఛీకొట్టి పొమ్మన్నావు. అంతేగాకుండా ఏకంగా పన్లోంచి తీసిపారేశావు. కాని, మానవత్వం వున్న రత్తి అవేవీ మనసులో వుంచుకోకుండా, వీడ్ని కాపాడింది "

"నిజమేనండీ రత్తి మనసు గొప్పది. ఆమె చదువుకోలేదు. నాలుగూళ్లు తిరిగి నలుగుర్ని చూసి నేర్చుకుందీ లేదు. కాని, అపాయంలో వున్న మనిషిని ఆదుకునే సంస్కారంవుంది."

"అమ్మగోరూ తవరు ఏటేటో అంటున్నారు. అనుమంటి గొప్పగొప్ప మాటలు నాకేం ఎరికవుతాయమ్మా? నాను మడిసిని. సాటిమడిసి కట్టంలోవుంటే సూత్తా ఎట్టా పల్లకుంటానమ్మా? అట్టైతే నాకూ మొగానికీ తేడా ఏటుంటది సెప్పండి? ఇంతమట్టుకే ఎరిక నాకు.

బాగా పొద్దయిపోనాది, ఎల్తానమ్మా ఇంటికాడ సంటిది నాను కనపడక తల్లడిల్లిపోతావుంటది. ఎల్తానయ్ గోరూ" రెండు చేతుల్తోటీ నమస్కరిస్తూ అక్కడ్నుండి కదిలివెళ్లిపోయింది రత్తి. ❋

